"రమఏదీ ! నిద్రపోతోందా ?"

"పక్కింట్లో ఉంది."

అదేవద్దనిచెప్పాను.ఎప్పుడూ,వాళ్ళింట్లో నేనా ?"

ఏవిటో, పాపం పిల్లలంటేఅంతప్రాణం ఆవిడకి."

"బాగుంది, బాగుంది చాలాసార్లు విన్నాను ఈమాటలు. పిల్లలుకావాలంటే పెంచుకుంటేసరి. ఎప్పుడూ, అక్కడేనా రమ? నీకూ పనితప్పిందని వాళ్ళఇంట్లో ఒదులుతున్నావు, అవునా ?"

అవేంమాటలండీ ! ఎంతపిలిచినా, రమ రానేగోల. ఒకటేఏడుపు. ఏంచేయను?

"నీవల్లే ఇదంతా, ఇంతఅలవాటుచేసి మనఇంటికి రాకుండా చేసిందీ నువ్వే ! ఏడుస్తావేం ? నేఅన్నమాటలో తప్పేముంది. తీసుకురావెళ్ళి ఇంక నే ఊరుకోను అన్నాడు చాలాకోపంగా రామశర్మ.

సావిత్రి వెళ్ళి ముఖం, వేల వేసుకొని, భయంతో తిరిగి రావడం, రామశర్మ చూశాడు. తువాల పైన వేసుకొని, అమిత కోపంతో, రమని తీసుకు రావాలని వెళ్ళాడు. కళ్ళ నీళ్ళు, తుడుచుకుంటూ అలాగే గుమ్మంలో నిలబడి పోయింది సావిత్రి.

గుక్కపెట్టి ఏడుస్తూన్న రమని ఎత్తికింద కుదేసి, నాలుగు బాదాడు రామశర్మ. నేల మీద, గిల గిలా తన్నుకుంటూ, తేలు కుట్టినంతగా ఏడ్చేస్తూంది రమ. శేషమ్మ ప్రాణం కొట్టుకు పోయింది. "పాపిష్టి దాన్ని, నేనే, ఇంతగా అలవాటు చేసుకొన్నాను, నా మీద కోపంతో పిల్ల ప్రాణం, తీశే



స్తారా ఏం? " అన్నది ఇక ఉండ బట్ట లేక.

ఇలాగ, చాలాసార్లు జరగడం, మళ్ళీ రమని మామూలుగా, శేషమ్మ, తీసికెళ్ళి పోవడం ఆ రెండిళ్ళకీ అలవాటు అయి పోయింది. "ఏవండోయి; మళ్లీ నే చెప్ప లేడనేరు. రేపురమపుట్టినరోజు వాళ్లిం ట్లోనే చేస్తారుట. ఎంత చెప్పినా ఆవిడ వినలేదు. ఊరు, ఊరంతా, పిలిచేశారు కూడాను. ఏం చేయాలో నాకేం తోచడం లేదు. "ఎందుకు తోస్తుంది? ఇంక, లాభం లేదులే. చెప్పి చెప్పి, నా నోరు నెప్పి. అంతే. నే చేయదలచింది, చేసే స్తేనే గాని, రమ ఇంక దారికిరాదు." అంటూ, ఆఫీసుకి వెళుతూన్న భర్తని తెల్లబోయి చూసింది సావిత్రి.

గుమ్మాలకు పసుపు తోరణాలు కాక సన్నాయి, కూడా పెట్టారు. వంట వాళ్లు పిండివంటలు చేస్తున్నారు. ఇంటికి వస్తూన్న జనంతో ఇల్లు కళ కళ లాడి పోతూంది. కొత్తగా కొన్న చిన్న కారును నడుపుతూ రమఎంతో సంతోషంగాఆడుకుంటూంది. కూడాఉన్న పిల్లలు రమని ఓ దేవతలా వింతగా చూస్తున్నారు.

"ఇదిగో చూడూ! ఒకసారి రమని తీసుకురా, ఈ గౌను వేద్దాము."

"మీరే తీసుకురండి. నే పిలిస్తే అసలు రాదు."

"ఓ అందాకా వచ్చిందా! ఏం? ఎందుకురాదు! చాలా కొనేశారుగావును. పసిదానికి ఏంతెలుసు. మరీ ఇంత విచి త్రంగానా చనువు? తీసుకురా వెళ్ళి?" నే వెళ్లానంటే, రానంటే చావబాదేస్తాను. తెలుసా?"

సావిత్రి ఇంక అతని కోపానికి తట్టుకోలేక గుమ్మం దిగింది. ఏం చెప్పిందో, శేషమ్మ రమని చంకన వేసుకుని వచ్చేసింది తల్లి, తండ్రి పిలిచినా ఆవిడ దగ్గిర్నించి ససేమిరా, రానినేసింది. రమ. బలవంతంగా పిల్లని లాగి గదిలోకి తీసికెళ్ళాడు రామశర్మ. రమ ఏడుపు వినలేక "మీ యిద్దరూ రండి త్వరగా" అంటూ వెళ్ళిపోయింది శేషమ్మ. రమఏడుపులో, ఆవిడమాటలు వినిపించ లేదు. తండ్రి ఇచ్చిన బొమ్మని కాలితో తన్నేసి గుక్కపట్టింది రమ.

రెండేళ్ల దానికి, ఇంత పంతమా, అందులోనూ ఆడపిల్ల. దీనిపొగరు అణచాలి. అంటూ తను తెచ్చినగౌను, బొమ్మలు, తక్కువచేసినందుకు అమిత ఆగ్రహం వచ్చేసింది తండ్రికి. బల వంతాన తనుతెచ్చిన గౌను తొడిగి సాగి పోతూన్న పిల్లని నాలుగు బాదేసరికి ఏడ్చిఏడ్చి రమ నిద్రపోయింది.

శేషమ్మ కాలుకాలిన పిల్లిలా, తెగ తిరిగి అలిసిపోయింది.

"ఎంతవేడిగా ఉందీ ఒళ్లు. బాగా చావకొట్టారా ఏం? మరీ ఇంతకోపం పసిపిల్లమీదా చూపడం? అంటూ కన్నీళ్లు పెట్టుకుంది శేషమ్మ. రామశర్మ ఇక అక్కడ ఉండలేక బయటికి వెళ్ళి పోయాడు రమకి వచ్చినబహుమతులతో గదనిండి పోయింది. పిలిచిన వారి అంత స్తుకి తగినట్లు అంతా గొప్పవాళ్ళే వచ్చా రాయె. రమ తన చేతిని దాటిపోతూం దనే భయంతో తన ఉద్యోగానికి, రాజీ

నామా ఇచ్చేసి పల్లెటూరికి పోయి, పొలాలు చూసుకుంటూ బతకాలనే నిశ్చయానికి వచ్చాడు రామశర్మ. "నిక్షేపంలాంటి ఉద్యోగం మానుకోడం దేనికో– ఇంకో ఇంటికి మారితే సరి ?"


"అవు నవును. మారితే కారున్న వాళ్ళు రాలేరా ఏం ? కారులో తప్ప కింద అసలు నడవ నంటూందిగా నీ కూతురు.నాకీ ఉద్యోగం వద్దు– ఏం వద్దు, మనుస్సుకి హాయిగా అక్కడే పడి వుందాం పద" అనేశాడు రామశర్మ తన నిశ్చయాన్ని ఇంక మారనని.

రాత్రికి రాత్రి ఎవ్వరికీ చెప్పకుండా, రమని తీసుకొని వెళ్ళిపోయారు ఆ దంపతులు. రోజులు, వారాలు, నెలలు, ఏళ్లు యంత్రంలా గడిచిపోతున్నాయి. రమ ఈ సంవత్సరమే కాలేజి చదువుకని పట్నం వెళ్ళి, హాస్టల్లో చేరింది. ఇంకా, ఇంకా పెద్ద చదువులు చదవాలనే రమ కోరికని కాదనకుండా, రామశర్మ ఎందరు ఎన్ని అన్నా చదివిస్తున్నాడు.

"ఎందుకురా ఇంత చదువు దానికి. నిక్షేపంలాంటి సంబంధాలు వస్తున్నాయి. పెళ్ళి చేసెయ్యక ఏవిటంట ?" అన్న తల్లిమాటలు విని —

"పెళ్ళి కేం తొందర ! బి. ఏ. అయాక అలాగే చేద్దాం."

ఆ శెలవులకి వస్తూన్నట్లు వ్రాసిన రమ రానేలేదు. రామశర్మ గాభరాపడి టెలిగ్రాం యిచ్చాడు. స్నేహితులతో కలిసి జలసాగా మహాబలిపురం, అన్నీ



తిరిగివస్తానంటూ, రమ పెద్ద ఉత్తరం వ్రాసి వూరుకుంది. నెలలు గడిచిపోతూ ఉన్నా, రమ ఇంటికి రాకపోవడం, ఏదో వంకలు వ్రాస్తూ ఉండటం రామశర్మకి అనుమానం కలిగింది. భార్యకి మాత్రం చెప్పి, పట్నంకి ప్రయాణం కట్టాడు. పోస్టుకేకతో, అదిరిపడి, ఉత్తరం అందుకున్నాడు ఆదుర్దాగా.

"ఏమిటండీ, ఎందుకని అలా ఉన్నారు; రమకి ఏం జబ్బు చేయలేదు కదా?"

"..........."

"పలకరేం? ఏదీ చెప్పకుండా అలాగ అయిపోతున్నారేం?"

"ఇదిగో చదువు. ఎవడినో ప్రేమించి పెళ్లాడిందిట. అత్తారింటికి వెళుతూందిట."

"ఏడుస్తావేం? పిల్లనయితే కన్నావు గానీ దాని రాతని నువ్వు కన్నావా! అమ్మమాట వినకుండా, ఉన్నందుకు, శా. అస్త్రయింది. గుమ్మంలో అడుగు పెట్టిన కొడుకునీ, కోడల్నీ కాస్త ఆగమని పళ్ళెంలో హారతి తెచ్చింది అత్తగారు. హారతిఇస్తూ కోడల్ని ఎగా, దిగా, చూసి అందమయిన పిల్లనే ఏరాడని ఆనందపడింది.

అంత పెద్దబంగళాలో అడుగు పెడుతూ రమ ఎన్నోసంకోచాలతో, హాల్లో అడుగుపెట్టింది. గోడకిఉన్న ఆఫోటోచూసి అక్కడే ఆగిపోయింది ఆదుర్దాగా.

"వీళ్ళు నీకుతెలుసా?" అన్నాడు అతను భుజంమీదచేయివేసి.

"తెలియడం ఏమిటీ! అమ్మా, నాన్నా, ఒళ్ళో నేను" అన్నది అంతు తెలియక.

"అయితే నువ్వు సావిత్రి కూతురు రమవా? అన్నది శేషమ్మ వెనకనించి.

"అవును రమను నేనే" అన్నది కళ్ళింత చేసి. "మీ వాళ్ళు నిన్ను నా నుంచి విడదీసినా విధి నిన్ను నా యింటి కోడలిగా చేసింది" అంటూ ఆనందంతో చెమ్మగిల్లిన కళ్ళను తుడుచుకుంటూ రమని దగ్గిరగా తీసుకొని చెంపలు రాస్తూ పొంగిపోయింది అత్తగారు. "విధిలేక నన్ను పెంచుకున్నారు వీళ్లు. నువ్వు ఆడుకున్న సామన్లు అన్నీ ఇంకా దాచింది అమ్మ. గదంతా నీ బొమ్మలు - నీ వస్తువులే. మీవాళ్ళకి ఇవాళే టెలిగ్రాం ఇచ్చేద్దాం." "అబ్బ! నా భయం అంతా పోయింది. అమ్మా, నాన్నా ఎంత సంతోషిస్తారో!" అన్నది రమ ఆ ఫోటోనే చూస్తూ.